వన్యప్రాణులకు ఇబ్బంది కల్గించవద్దు

- చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ విజిలెన్స్ పీసీసీఎఫ్ ఏలూ సింగ్ మేరు

అధికారులతో మాట్లాడుతున్న విజిలెన్స్ పీసీసీఎఫ్ ఏలూ సింగ్ మెరూ

తిర్యాణి, ఫిబ్రవరి 11 : అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల వల్ల వణ్య ప్రాణులు, అడవికి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ విజిలెన్స్ పీసీసీఎఫ్ ఏలూ సింగ్ మేరు అధికారులకు సూచించారు. యానిమల్ ప్యాసేజ్(వంతెన) నిర్మాణంలో భాగంగా కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం, కాగజ్‌నగర్ డీఎఫ్‌వో సుశాంత్ సుఖ్ దేవ్, ట్రైనీ ఐఎఫ్ఎస్ అధికారి చిన్నా విస్వనాథ్ బుచ్చిరెడ్డితో కలిసి మంగళ వారం రోంపల్లి నుచి గుండాల రోడ్డును పరిశీలించారు. అంతకుముందు గిన్నెధరి, తిర్యాణి రేంజ్ కార్యాలయాలను సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. రోంపల్లి నుంచి గుండాలకు రోడ్డు మంజూరుకానున్న నేప థ్యంలో అటవీ ప్రాంతాన్ని పరిశీలించినట్లు తెలిపారు. జంతు సంచారం ఉన్న ప్రదేశాలను గుర్తించి యానిమల్ ప్యాసేజ్ (వంతెన)నిర్మాణాలు చేప ట్టేలా చర్యలు తీసుకోవాలని తిర్యాణి, గిన్నెధరి ఎఫ్ఆర్వోలు శ్రీనివాస్, సరో జరాణికి సూచించారు. ఆయన వెంట ఆయా రేంజ్‌ల సిబ్బంది ఉన్నారు.

ఎన్‌హెచ్ 63 సర్వే అడ్డగింత

సర్వే అధికారులతో మాట్లాడుతున్న తిమ్మాపూర్ భూ నిర్వాసితులు

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 11 : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి 9వ వార్డు తిమ్మాపూర్‌లో ఎన్‌హెచ్ 63 సర్వే కోసం వచ్చిన అధికారులను మంగ శవారం భూ నిర్వాసితులు అడ్డుకున్నారు. తమ ప్లాట్ల నుంచి ఎన్‌హెచ్ 63 బైపాస్ రోడ్డు నిర్మిస్తే తీవ్రంగా నష్టపోతామంటూ నేషనల్ హైవే అధికారు లతో సుమారు 50 మంది నిర్వాసితులు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ విలువకు అదనంగా గజానికి రూ.10వేలు చెల్లిస్తేనే ఇటువై పుగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని, లేకపోతే బైపాస్ రోడ్డు నిర్మాణం చేయవ ద్దని డిమాండ్ చేశారు. చాలా మంది భూనిర్వాసితులకు నోటీసులు కూడా అందలేదని చెప్పారు. నోటీసులు ఇవ్వకుండానే పనులు ఎలా చేస్తారని నిల దీశారు. అధికారులు మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణానికి కావాల్సిన భూమి సర్వే చేసినట్లు, ఒకరి సర్వే నంబర్ మరొకరికి నమోదైందని పలువురు నిర్వా సితులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఏసీపీ కార్యాలయం ఎదుట నిరసన

నిరసన తెలుపుతున్న బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 11 : పట్టణంలోని కాల్‌టెక్స్ ఏరియాలో గల ఓ బార్‌లో తాండూర్ మండలానికి చెందిన బండారి వంశీపై దాడికి పాల్ప డిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామ స్తులు మంగళవారం బెల్లంపల్లి ఏసీపీ కార్యాలయం ఎదుట నిరసన తెలి పారు. గాంధీనగర్‌కు చెందిన అల్లి సాగర్, బెల్లంపల్లి మండలం బట్వాన్‌ప ల్లికి చెందిన రత్నం సోమయ్య, అంబేద్కర్‌నగర్‌కు చెందిన మామిడి అన్న మయ్య, ఫాషిల్ ఈ నెల 7న వంశీపై విచక్షణారహితంగా బీరు సీసాలతో దాడి చేశారని వారు పేర్కొన్నారు. దవాఖానలో చావుబతుకుల నడుమ పోరాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు నామమాత్రపు కేసులు పెట్టడంతో నిందితులు దర్జాగా బయట తిరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై రౌడీషీట్ ఓపెన్ చేస్తేనే బాధితుడికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం ఏసీపీ రవికుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. విచారణ చేపట్టి తగు న్యాయం చేస్తామని ఏసీపీ హామీ ఇవ్వడంతో వారు నిరసన విరమించారు. ఈ నేపథ్యంలో బార్‌లో జరిగిన ఘటనలో దాడికి పాల్పడిన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఏసీపీ రవికుమార్ మంగళవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

స్పర్శ కుష్ఠుపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్

తాండూర్, ఫిబ్రవరి 11 : తాండూర్ కేజీబీవీ, ఎంజేపీ పాఠశాలలో స్పర్శ కుష్ఠు, స్ట్రెస్ మేనేజ్‌మెంట్, నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాంపై డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్ నాయక్, డాక్టర్ ఝన్సీరాణి ఆధ్వర్యంలో మంగళ వారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్ఠు లక్షణాలను వివరిం చారు. వాటి గురించి తెలుసుకొని దగ్గరలోని ప్రభుత్వ దవాఖానలో వైద్యు లను సంప్రదించి, పరీక్షలు చేయించుకొని ఉచితంగా ఇచ్చే ఎండీటీ ముందు లను వాడాలని సూచించారు. స్పర్శ కుష్ఠు నిర్మూలనకు సహకరిస్తామని ప్రతి జ్ఞ చేయించారు. డీఎంపీవో రాఘవయ్య, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, హెచ్‌ఈవో లక్ష్మణస్వామి, సూపర్‌వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎం శోభ, ఆశ కార్యకర్త తిరుమల, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాంకిడి, ఫిబ్రవరి 11 : మండలంలోని ఇంధాని, ఖమాన జడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు కుష్ఠు నిర్మూలనపై హెచ్‌ఈవో రవిదాస్ ఆధ్వ ర్యంలో అవగాహన కల్పించారు. ఇలాంటి అక్షణాలున్న వారు వాంకిడి మండల కేంద్రంలోని పీహెచ్‌సీ, ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు పొందాలన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిల్కా మాంజి జయంతి

బెజ్జూర్, ఫిబ్రవరి 11 : మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో మంగ శవారం ఆదివాసీ నాయకుల ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, ఆది వాసీ ఉద్యమ నాయకుడు బాబా తిల్కా మాంజి 276వ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఆదివాసీ నాయకులు పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయ్ సెంటర్ మండల సర్‌మేడీ కొడ్స శంకర్, రాయ్ సెంటర్ మండలాధ్యక్షురాలు అమృత, నాయకులు మానెపల్లి మల్లేశ్, చింతపుడి దేవాజి, పేదం ధర్మయ్య, పోల్క వెంకటేశ్, సడ్మెక కలంగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆయుత చండీ అతిరుద్ర యాగానికి ఏర్పాట్లు

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 11 : ఆయుత చండీ అతిరుద్ర యాగానికి నస్పూర్ పట్టణం వేదిక కాబోతున్నది. 15న ప్రారంభమై మార్చి 2తో ముగి యనున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ జిల్లా అధోనిలో ఆశ్రమాన్ని నడిపిస్తున్న శ్రీ కృష్ణ పీఠాధిపతి జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో యాగాన్ని నిర్వహించబోతున్నారు. కాగా, నస్పూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల టీఎన్జీవోస్ స్థలంలో దాదాపు 6 ఎకరాల్లో ఆకట్టుకునే సెట్టింగులు, యా గశాలలు, భోజనాల హాలు, ప్రత్యేక ప్రవచన హాలు ఏర్పాటు చేస్తున్నారు. స్వయంగా స్వరూపానంద స్వామిజీ దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు.

- ట్రైన్ ఎక్కాలంటే ఇతర స్టేషన్లకు వెళ్లాల్సిందే
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- ఆదాయం ఉన్నా సౌకర్యాలు కల్పించని వైనం

ఆగని రైళ్లు.. తీరని కష్టాలు..

మందమర్రి రైల్వే స్టేషన్

మందమర్రిలో హాల్టింగ్ లేక ఇబ్బందులు

నిరుపయోగంగా మూసి ఉన్న మరుగుదొడ్లు

పని చేయని తాగునీటి నల్లాలు

మందమర్రి, జనవరి 11 : సింగరేణి పారి శ్రామిక ప్రాంతమైన మందమర్రి రైల్వే స్టేష న్‌లో రైళ్లు ఆగక ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. సింగరేణి బొగ్గు రవా ణాకు ప్రధాన కేంద్రమైన రైల్వే స్టేషన్‌లో భా గ్యనగర్, ఇంటర్ సిటీ, పుష్‌పుల్ మినహా ఇత ర రైళ్లు ఆగడం లేదు. సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్న ఇక్కడి బొగ్గు గనుల్లో ఎక్కువ శాతం కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హను మకొండ, భూపాలపల్లి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నిజామాబాద్ జిల్లాలకు చెందిన వారు ఉద్యోగాలు చేస్తున్నారు. నిత్యం వందల సంఖ్యలో ప్రజలు వివిధ పనులుపై స్వగ్రామాలు, పట్టణాలకు వెళ్లి వస్తుంటారు. సింగరేణి ప్రధాన కార్యాలయంతో పాటు, ప్రధాన దవాఖా కొత్తగూడెంలో ఉండడంతో తరుచూ ఇక్కడి ఉద్యోగులు అక్కడికి వెళ్తుం టారు. కార్మిక కుటుంబాలతో పాటు కార్మికే తర కుటుంబాల ప్రజలు వివిధ అవసరాలపై కాజీపేట, కొత్తగూడెం వైపు వెళ్లే రైళ్లలో ప్రయాణం చేస్తుంటారు. గతంలో భాగ్యన గర్, ఇంటర్ సిటీ, పుష్‌పుల్ రైళ్లతో పాటు, సింగరేణి, రామగిరి రైళ్లు అందుబాటులో ఉండేవి. కరోనా తరువాత వివిధ కారణా లతో రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేసింది. అనంతరం ఏండ్లు గడుస్తున్నా పునరుద్ధరించ లేదు. రైల్వే స్టేషన్‌లో సింగరేణి, సిర్పూర్ కాగ జ్‌నగర్(పాత తెలంగాణ), రామగిరి రైళ్లను నిలపడం లేదు. దీంతో ప్రయాణికులు మంచి ర్యాల, రామకృష్ణాపూర్ రైల్వే స్టేషన్లను ఆశ్ర యించాల్సిన పరిస్థితి దాపురించింది. సింగరే ణికి ప్రధాన కేంద్రమైన మందమర్రి రైల్వే స్టేష న్‌లో సింగరేణి రైలు నిలుపకపోవడంతో తరు చుగా కొత్తగూడెం వెళ్లే సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే తాము ఆర్థికంగా నష్ట పోవాల్సి వస్తుందని వాపోతున్నారు. రైల్వే అధికారులు స్పందించి, అన్ని రైళ్లను నిలు పాలని ప్రజలు కోరుతున్నారు.

మౌలిక సదుపాయాలు అంతంతే..

మంచిర్యాల, బెల్లంపల్లి తరువాత రైల్వే శాఖకు ఆదాయం సమకూరుస్తున్న మంద మర్రి రైల్వే స్టేషన్‌లో మౌలిక సదుపాయాలు కూడా సక్రమంగా లేకపోవడంతో ప్రయాణి కులు ఇబ్బందులకు గురవుతున్నారు. టికెట్ కౌంటర్ ఒక పక్క, ఫ్లాట్‌ఫాం మరో పక్క ఉండడంతో పాటు, మరుగుదొడ్లు, తాగునీరు అందుబాటులో లేక అవస్థలు పడుతున్నారు. కనీసం స్టేషన్‌లో రిజర్వేషన్ సౌకర్యం లేకపో వడంతో ఇతర స్టేషన్లకు వెళ్లాల్సి వస్తున్నదని వాపోతున్నారు.

❖ ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నాం..

రైల్వే స్టేషన్‌లో రైళ్లను ఆపకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. సింగరేణి, సిర్పూర్ కాగజ్‌నగర్, రామగిరి తదితర రైళ్లలో ప్రయాణించేందుకు తప్పనిసరి పరిస్థితిలో మంచిర్యాల, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ రైల్వే స్టేషన్లకు వెళ్లాల్సి వస్తున్నది. అందుకు ఆటోలు, ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ ఆర్థి కంగా నష్టపోతున్నం. రైల్వే అధికారులు ప్రయాణికుల ఇబ్బందు లను గ్రహించి, స్టేషన్‌లో రద్దు చేసిన రైళ్లను నిలుపాలి.

- పసునూటి రాము, మందమర్రి

❖ మౌలిక సదుపాయాలు కల్పించాలి..

రైల్వే స్టేషన్‌లో మౌలిక వసతులు లేక ప్రయాణికులు ఇబ్బం దులు పడుతున్నారు. స్టేషన్‌లోని కులాయిల నుంచి వస్తున్న నీటిని తాగలేక ఇండ్ల నుంచి తీసుకెళ్తున్నం. దీనికి తోడు టికెట్ కౌంటర్ ఓ పక్క, ఫ్లాట్‌ఫాం మరో పక్కన ఉండడంతో కుటుంబ సభ్యులు, చిన్న పిల్లలతో వెళ్లే వారి అవస్థలు వర్ణనాతీతం. స్టేష న్‌లో కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లు దూరంగా ఉండడంతో పాటు మూసి ఉంచడం వల్ల నిరుపయోగంగా ఉంటున్నాయి.

- కృష్ణ, మందమర్రి

అక్రమ దందాలకు పాల్పడితే చర్యలు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 11 : అక్రమ దందా లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస రావు హెచ్చరించారు. కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ నుంచి మహారాష్ట్రకు పీడీఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న ఐచర్ వాహనాన్ని హుడికిలి చెక్ పోస్టు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. కాగ జ్‌నగర్ పట్టణంలోని సంఘంబస్తీకు చెందిన డ్రైవర్ ఇస్సాక్ హైమద్‌పై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. అలాగే మరో మినీ వ్యాన్ లోనూ బియ్యం పట్టుబడ్డాయని, డ్రైవర్ ఖలీంను విచారించగా, కాగజ్‌నగర్ పట్టణం లోని తైబానగర్‌కు చెందిన తన యజమాని మహమ్మద్ రజిక్ రహేమాన్ ఆదేశాల మేరకు మహారాష్ట్రలోని వీరూర్‌కు బియ్యం తరలిస్తు న్నట్లు చెప్పినట్లు ఆయన వెల్లడించారు. ఇటి కలపహాడ్ గ్రామానికి వెళ్లే దారిలో మరో మినీ వ్యాన్‌లో బియ్యం పట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహమ్మద్ ఖలీం (సల్మాన్)ను విచారించగా, మహారాష్ట్రలోని వీరూర్‌కు తర లిస్తున్నట్లు చెప్పాడని స్పష్టం చేశారు. మూడు వాహనాల్లో 208 క్వింటాళ్ల బియ్యం పట్టుకు న్నామని చెప్పారు. వీటి రూ.7,48,800 ఉంటుందని పేర్కొన్నారు. డ్రైవర్లతో పాటు యజమానులపై కేసు నమోదు చేశామ న్నారు. బియాన్ని పట్టుకున్న ఎస్ఐ కమాలా కర్‌తో పాటు కానిస్టేబుళ్లు శశికాంత్, శరత్, సురేశ్, పవన్‌ను ఆయన అభినందించి రివార్డు అందజేశారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

అక్రమ నిర్మాణం అడ్డగింత

బెల్లంపల్లి, ఫిబ్రవరి 11 : బెల్లంపల్లి పట్టణంలోని సర్వే నంబర్ 170 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని మంగళవారం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఇటు కలు, ఇతర సామగ్రి నిల్వ ఉంచగా, వాటిని స్వాధీనం చేసు కున్నారు. ఆ స్థలంలో ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే శిక్షార్హులు అని బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని తహసీల్దార్ జ్యోత్స్న హెచ్చరించారు.

సీసీఐ పత్తి కొనుగోళ్లు వాయిదా

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 11 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో సీసీఐ ద్వారా కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆధార్ సర్వర్ డౌన్ ఉండడం వల్ల నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. కొనుగోలు తేదీ ప్రకటించే వరకు రైతులు సహకరించాలని కోరారు.

'అర్చకుడిపై దాడిని ఖండిస్తున్నాం'

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 11 : చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అర్చకుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగు సత్యనారాయణ శర్మ, జిల్లా అధ్య క్షుడు ఉజ్జల సిరి శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవా లని, భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరుగకుడా చూడాలని కోరారు.

రైతులకు అవగాహన

తాండూర్, ఫిబ్రవరి 11 : ప్రతి రైతు తమ పంట పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకోవాలని, సాగు నీటి సేకరణ గూర్చి తెలుసుకోవాలని వ్యవసాయాధికారి కే సుష్మ, జగిత్యాల జిలాల పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. వ్యవసాయ అనుభవ పూర్వక అభ్యాసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొత్తపల్లి గ్రామంలో భూసార పరీక్షలు, సాగు నీటి సేకరణ గురించి విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏఈవోలు ఉప్పులేటి శంకర్, ఎం వెంకటేశ్, వీవీ ధనలక్ష్మి, గ్రామ రైతులతో కలిసి మట్టి నమూనా సేకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దుర్గం శ్రీధర్, చొప్పదండి తిరు పతి, రైతులు చొప్పరి సారయ్య, కొడిపె విమల, రైతులు పాల్గొన్నారు.

అన్యాయం జరిగితే ఊరుకునేది లేదు

చెన్నూర్, ఫిబ్రవరి 11 : ఎస్సీ వర్గీకరణలో తమ కుల స్తులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని నేతకాని మహర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంటెంకి పోచం స్పష్టం చేశారు. చెన్నూర్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. నేతకాని కులస్తుల జనాభా 15 లక్షల నుంచి 16 లక్షల వరకు ఉంటే కేవలం 1,30,000గా నివేదిక అందజేశారని విమర్శించారు. రీ సర్వే నిర్వహించి, సరైన నివేదిక అందజే యాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు తాము మద్దతు ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సంఘం నాయకులు జనగామ తిరుపతి, రావుల తిరుపతి పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 11: శ్రీరాంపూర్ ఏరియాలోని ఉద్యోగుల సంక్షేమానికి వెల్ఫేర్ ఆఫీసర్లు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ పేర్కొన్నారు. డీజీఎం పర్సనల్ అరవిందరావు అధ్యక్షతన మంగళవారం ఏరియాలోని సంక్షేమాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. విరమణ పొందిన, అనారోగ్య సమస్య లతో మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ అయిన ఉద్యోగులకు సంబం ధించి అన్ని సెటిల్‌మెంట్లు వీలైనంత త్వరగా పూర్తిచేయా లని కోరారు. ఈ సమావేశంలో డీవైపీఎం రాజేశ్, సీనియర్ పీవో కాంతారావు, అకౌంట్స్ ఆఫీసర్ పద్మ, అన్ని గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

దండేపల్లి, ఫిబ్రవరి 11 : దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన బోడకుంటి చిన్న రాయమల్లు వ్యక్తి ఇటీ వల రోడ్డు ప్రమాదానికి గురై, తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, వైద్య ఖర్చుల నిమిత్తం ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సేకరించిన రూ.1,22,800ను వారి కుటుంబ సభ్యులకు మాజీ ఉప సర్పంచ్ పుట్టపాక తిరుపతి, బోడకుంట కిషన్, అడ్డగూరి వెంకటేశ్ అందచేశారు. ప్రస్తుతం రాయమల్లు హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు.

జన్నారం, ఫిబ్రవరి 11 : మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన పూదరి నగేశ్ ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం చింతగూడ గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో రూ.లక్ష ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్య క్రమంలో గల్ఫ్ అసోసియోషన్ సభ్యులు పాల్గొన్నారు.

కళాశాలపై చర్యలు తీసుకోవాలి

నస్పూర్, ఫిబ్రవరి 11 : మంచిర్యాలలోని శ్రీనివాస గార్డెన్ సమీపంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధ నడు స్తున్న బన్సల్ ఇంటర్ కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసు కోవాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్‌కుమార్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యా లయంలో వినతి పత్రం అందించారు. ఈ కళాశాల డే అండ్ రెసిడెన్షియల్ ఏసీ క్యాంపస్ అని ఏర్పాటు చేసి, కొంత మంది టెలీకాలర్స్‌ను ఏర్పాటు చేసుకుని అక్రమ ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విష యంపై డీఐఈవోకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదన్నారు.

13న అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

నస్పూర్, ఫిబ్రవరి 11 : మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదా నంలో 13న జిల్లాస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించను న్నట్లు అధ్యక్షుడు సాంబమూర్తి, చైర్మన్ సంపత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మారయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పుట్, జావెలిన్‌త్రో, డిస్కస్‌త్రో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఎంపికైన వారు 18,19 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు ఉదయం 7.30 గంటలకు రిపోర్టు చేయాలని తెలిపారు.

వీధి కుక్కల దాడిలో చుక్కల దుప్పికి గాయాలు

హాజీపూర్, ఫిబ్రవరి 11 : వీధి కుక్కల దాడిలో ఓ చుక్కల దుప్పి గాయపడిన సంఘటన మండలంలోని గుడి పేటలో మంగళవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలి పిన వివరాల ప్రకారం.. గుడిపేట శివారులోని ఎస్సీ కాల నీలోనికి చుక్కల దుప్పి రావడంతో వీధి కుక్కలు వెంటపడి తరిమాయి. స్థానికులు గమనించి, కాపాడారు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. గుడిపేట సెక్షన్ అధికారి హతవుల్లా, బీట్ అధికారి రాజేందర్ స్థానికుల సహకారంతో చుక్కల దుప్పిని ఎల్లంపల్లి ప్రాజెక్టు దిగువకు వెళ్లేలా చేశారు. ఇదిలా ఉంటే ఇటీవల కరీంనగర్ నుంచి తీసుకవచ్చి మంచిర్యాల క్వారీలో ఏర్పాటు చేసిన జంగిల్ సఫారీ ప్రాంతంలో వదిలిన చుక్కల దుప్పిగా ఫారెస్టు అధి కారులు గుర్తించారు.

సైన్స్‌పై అవగాహన కల్పించాలి

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 11 : విద్యార్థులకు చిన్ననాటి నుంచే సైన్స్‌పై అవగాహన కల్పించాలని మండల విద్యాధి కారి దామోదర్ సూచించారు. మంగళవారం సీసీసీ నస్పూ ర్‌లోని శ్రీ రెయిన్‌బో పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన కార్య క్రమాన్ని చేపట్టారు. కరస్పాండెంట్ చెన్నూరి అమన్‌ప్ర సాద్, ప్రిన్సిపాల్ రజనీతో కలిసి ఆయన ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్‌ను పరిశీలించారు. ఎగ్జిబిట్స్ వివరాలు అడిగితెలుసుకొని, విద్యార్థులను అభి నందించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందిం చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, సిబ్బంది పాల్గొన్నారు.

ల్యాప్‌ట్యాప్‌లు అందజేత

బెల్లంపల్లి, ఫిబ్రవరి 11 : పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లిష్ మీడియ ఉన్నత పాఠశాలకు దాతలు రూ.80 వేల విలువైన 2 ల్యాప్ ట్యాప్‌లు అందజేశారు. మంగళవారం పాఠశాలలో పాత భాస్కర్ పంపిణీ చేశారు. పాఠశాల నూతన భవన నిర్మాణానికి దాతలు సహకరించా లని పాఠశాల కమిటీ కార్యదర్శి విద్యాసాగర్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యక్షుడు సూరం లక్ష్మీనారాయణ, సభ్యులు తణుకు నందయ్య, బాల ప్రశాంత్, ఎలుక వెంకటేశ్, నల్మా సంతోష్, పాఠశాల ప్రధానాచార్యులు ఎంగు భాగ్యలక్ష్మి, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ సీహెచ్‌పీ డీజీఎం ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలి

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 11 : శ్రీరాంపూర్ ఏరియా సీహెచ్‌పీ ఇన్‌చార్జి డీజీఎం ఏకపక్ష నిర్ణయాల వల్ల కార్మి కులు ఆందోళనకు, ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే మానుకోవాలని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘంతో మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సమావేశాలు వాయిదా వేస్తూ నిబంధనలకు విరు ద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకుంటుండడంతో కార్మికుల సమస్యలు పరిష్కారం కావడంలేదని పేర్కొన్నారు. డీజీ ఎంకు నచ్చిన వారికి పనులు కల్పిస్తున్నారని, ఇష్టం వచ్చి నట్లుగా ప్లే డే లు కల్పిస్తున్నారని ఆరోపించారు.

విద్యుత్ వైర్లు తగిలి రైతు బలి

రిమాండ్ చూపిస్తున్న సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ ఆంజనేయులు

కాసిపేట, ఫిబ్రవరి 11 : కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి కోనూర్ గ్రామంలో మంగళవారం అక్ర మంగా కూరగాయాల తోట చుట్టూ వేసిన విద్యుత్ వైర్లకు తగిలి అంకతి మల్లయ్య(64) అక్కడికక్కడే మృతి చెందినట్లు మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. కాగా, విద్యుత్ వైర్లు అమర్చి, రైతు మృతికి కారణమైన అంకతి రాజయ్యను మంగ శవారం అరెస్ట్ చేసి, దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వివరాలు వెల్లడించారు. కోన